# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే







నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం 138 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందచేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కారణంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని నాశనం చేసారని ఆస్పత్రిలకు బిల్లులు చెల్లించకుండా ప్రజలను అవస్థాపలు చేసారని అన్నారు కానీ మా ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలకు అందించే విధంగా పథకాన్ని 5 లక్షల నుండి10 లక్షలకు పెంచి ప్రజలకు వారి కుటుంబాలకు మరింత ధైర్యం నిప్పడం జరిగింది కావున ప్రజలు కూడా ఆరోగ్యశ్రీ పథకాన్ని వాడు కోవాలని మంచి మంచి ఆస్పత్రిలు ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకం లో భాగంగా వచ్చాయని అన్నారు ప్రజల ఆరోగ్య సంరక్షణ మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్ వినోద్ పాటిల్ కిషన్ నాయక్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ తాజా మాజీ సర్పంచ్ అనిత గుండె రావు పాటిల్ మండల మరియు గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## మైనంపల్లి వాణి హనుమంతరావు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బాజే లావణ్య, గత అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేయడానికి స్కూటీ పై వస్తుండగా ప్రమాదవశాత్తు తూప్రాన్ టోల్ గేట్ సమీపంలో యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న మైనంపల్లి వాణి హన్మంతరావు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చనిపోయిన లావణ్య,కు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నందున వారి భవిష్యత్తు కోసం ఒక లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ కొరకై లావణ్య భర్త గణేష్ కు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా మైనంపల్లి వాణి బాధిత కుటుంబానికి లక్ష రూపాయలను అందించారు.

# ప్రభుత్వ ఉద్యోగం అన్నాక ఉద్యోగంలో బదిలీలు తప్పనిసరి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాల యందు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు సిహెచ్. నర్సిములు మరియు కే. ప్రసన్న ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు జి. సురేష్, గ్రామ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్, మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం, ప్రీతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రసన్న విజయ్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు జయంతి పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు వారి తండ్రి బి.నాగయ్య గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు శంకర్ ప్రీతి ఉపాధ్యాయులను సన్మానంతో ఆహ్వానించడం జరిగింది. వీడ్కోలు పొందుతున్న ఉపాధ్యాయులకు సన్మానంతో వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# నిజాంపేటలో బోనాల పాట షూటింగ్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రం లో స్థానిక రేణుకమత దేవాలయం వద్ద ఫోక్ సింగర్, నిర్మాత, డైరెక్టర్ లింగాల యాదగిరి ఆధ్వర్యం లో ఎల్లమ్మ బోనాల పాట షూటింగ్ చిత్రీకరం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసం బోనాలకు ప్రత్యేకమైనదని వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే కొరియోగ్రాఫర్ గా గంగా శ్రీకాంత్, కెమెరామెన్ జీవన్ బట్టు, శ్రీకర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణానికి భూమి దానం చేసిన కులకర్ణి బ్రదర్స్



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: పెద్దమ్మతల్లి– గంగమ్మ తల్లి ఆలయాలు నిర్మించడానికి ఆరు గుంటల భూమిని కులకర్ణి బ్రదర్స్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి– పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణిలు దానంగా ఇచ్చి సోమవారం రేగోడులో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భూదాతలు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం సభ్యులు వచ్చి పెద్దమ్మ తల్లి గంగమ్మ తల్లి ఆలయాల నిర్మాణానికి భూమి దానంగా ఇవ్వాలని అడగగా అడిగిన వెంటనే లక్షలు విలువ చేసే ఆరు గంటల భూమిని ఆలయాల నిర్మాణం కోసం ఇచ్చి భూమి పూజ చేయడం జరిగిందని దాతలు తెలిపారు. అదేవిధంగా గతంలో వారి తండ్రి కీర్తిశేషులు కిషన్ రావు కులకర్ణి మౌలాలి దర్గా నిర్మించడానికి కూడా భూమి దానంగా ఇచ్చారు. దర్గా నిర్వాహకులు దర్గా అభివృద్ధి కోసం మరికొంత భూమి కేటాయించాలి అని కోరగా మౌలాలి దర్గా అభివృద్ధి కోసం మరో రెండు గుంటల భూమిని కులకర్ణి బ్రదర్స్ ఇచ్చినట్లు దాతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం బాధ్యులు శివరాజ్, దత్తు,పుట్టి దుర్గయ్య, కర్ణకోటి రాములు, బస్వ రాజు, నర్సింలు, నాయకులు మాజీ ఎంపీటీసీ అనిత రామా గౌడ్, శంకరప్ప, డీలర్ల సంఘం అధ్యక్షులు కుమ్మరి ప్రభాకర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్, శ్రీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్వి నాయకుడు రంజిత్ గౌడ్ ముందస్తు అరెస్ట్



రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్ ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ సోమవారం హైదరాబాద్ సచివాలయం ముట్టడికి బిఆర్ఎస్వి పిలుపునివ్వడంతో తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారణమన్నారు.నిరుద్యోగుల సమస్యల కోసం పోరాటం చేస్తే అక్రమ అరెస్టులు చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేంతవరకుపోరాటం కొనసాగిస్తామన్నారు.

# పిరమిల్ పరిశ్రమలో సిఐటియు ఘనవిజయం

- కార్మికుల పక్షాన నికరంగా పోరాడుతున్న సంఘం సీఐటీయూ
- చుక్కా రాములుకి ఘన స్వాగతం- పూలతో సత్కారం
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు ఇంటస్, హేచ్ఏమ్ఎస్ కార్మిక సంఘాలపై ఘన విజయం సాధించడం జరిగిందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు అన్నారు. సదాశివపేట పట్టణానికి వచ్చిన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములుని పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. జహీరాబాద్ దిగ్వల్ గ్రామంలో ఉన్న పిరమిల్ పరిశ్రమలో ఇంటస్, హెచ్ఎమ్ఎస్ సంఘంపై సీఐటీయూ సంఘం విజయం సాధించడం వలన సదాశివపేట పట్టణంలో స్వీట్లు పంచుకుంటూ టపాకాయలు కాల్చడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటి రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు మాట్లాడుతూ సీఐటీయూ కార్మికుల సంక్షేమ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అన్నారు. ఈ జిల్లాలో అనేక పరిశ్రమలలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందాలు చేస్తూ సిఐటీయు నాయకత్వాన జరుగుతుందన్నారు. పిరమిల్ పరిశ్రమలో కార్మికులు సిఐటియుని గెలిపించడం అభినందనీయం అన్నారు. పాలకవర్గాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సిఐటియు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ చర్యల కోసం కార్మికుల జీవన అభివృద్ధి కోసం పిరమిల్ కంపెనీలో చారిత్రాత్మక వేతన ఒప్పందం కోసం వారి ఉద్యోగ భద్రత కోసం సిఐటియు సంఘం నాయకత్వం పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ సిఐటియు నాయకులు నర్సింలు, రాజయ్య మల్లేశం వేణుగోపాల్ శ్రీనివాస్ జనార్ధన్ మహేందర్ రెడ్డి గౌస్ విజయ్ చందర్ లింగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో
# ఇంటింటికి మొక్కలు పంపిణీ



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం పలు వార్డులలో ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్ పర్సన్ ఆకుల రజిత హాజరై వార్డు కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికి పూల, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః, అంటే చెట్లను మనం రక్షించుకుంటే అవి మనల్ని కాపాడుతాయన్నారు. మన సంస్కృతి ప్రకృతితో మమేకమైందని, మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుంటే కొన్ని రోజుల తర్వాత అవి నీడనిస్తాయని, చెట్లు కార్బన్ డయాక్సైడ్ తీసుకొని మనకు ఆక్సిజన్ ఇస్తాయన్నారు. చెట్లు లేకపోతే ఆక్సిజన్ శాతం తగ్గుతుందని, దానివల్ల ఆక్సిజన్ ను కొనుక్కునే పరిస్థితి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇంటి ముందు ఒక మొక్కను పెంచుకొని కాపాడుకోవాలన్నారు. హుస్నాబాద్ పట్టణాన్ని హరిత పట్టణంగా తయారు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నళిని దేవి, స్వర్ణలత, మిర్యాల రమేష్, బొజ్జ హరీష్, కోఆప్షన్ మెంబర్ అయూబ్, సానిటరీ ఇన్ స్పెక్టర్ బాల ఎల్లం, ఇంచార్జ్ ఆర్ఐ శివకుమార్, వన మహోత్సవ సూపర్ వైజర్ శంకర్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్స్ ఎల్లయ్య , సువార్త , శ్రావణి, వార్డ్ ఆర్పిలు సుమలత, పద్మ, సంతోషి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బత్తుల శంకర్ బాబు నియామకం



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన బత్తుల శంకర్ బాబును నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ నియామకం పత్రాన్ని సోమవారం అందజేశారు. తక్షణమే వీరి నియామకం అమలులోకి వస్తుందని తెలిపారు. పార్టీ కోసం ఎస్సీల సమస్యలకు ఉధృతంగా పోరాటం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ నాకు రాష్ట్ర ఎస్సీ మోర్చాలో బాధ్యత కల్పించినందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కోండేటి శ్రీధర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కోండేటి శ్రీధర్ ను శాలువాతో సన్మానించారు. రాష్ట్రంలో ఎస్సీల యొక్క అభ్యున్నతికి, సమస్యల పట్ల పోరాడతానని, పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని బత్తుల శంకర్ బాబు తెలిపారు.

# పుల్కల్ మండలంలో కళ్యాణ చెక్కుల పంపిణీ
## పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారెడ్డి



పుల్కల్ మేజర్ న్యూస్; మండల పరిధిలోని గ్రామాలలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు సోమవారం తాసిల్దార్ కృష్ణ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి చేతుల మీదుగా సుమారు 91 మంది లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, అంజయ్య, బోయిని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, రాములు, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, పడమటి యాదగిరి, ఎన్, ఎస్, యు, ఐ అధ్యక్షుడు ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ నాయకుడు రవీందర్, సిడిఆర్ యువసేన అధ్యక్షుడు విక్రం, మేతరి పోచయ్య, గణపతి, కంకల్ యాదయ్య, సాజిద్, తదితర కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణానికి ఊట్ల గ్రామస్తుడి విరాళం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో ని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి విరాళాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఊట్ల గ్రామానికి చెందిన గంట నందకుమార్ 2 లక్షల 51 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నందకుమార్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో పాలు పంచుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రతాపరెడ్డి, ఆనంద్ చారి, శ్రీకాంత్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలా జగ్గారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన
## బొల్లారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి ని బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.సోమవారం ఐ ఎన్ టి యు సి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట సచివాలయంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్టెక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి ని కలిశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఐఎన్టీయూసీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు శ్రీహరి శివానందం,ఎంపీటీసీ దేవానంద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

